‘యూట్యూబ్ చందుగాడు’ అరెస్ట్

యూట్యూబర్ చంద్రశేఖర్

మణికొండ, డిసెంబర్ 15: ప్రేమ, పెండ్లి పేరిట యువతిని మోసం చేసిన ప్రముఖ యూట్యూబర్ ను హైదరాబాద్‌లోని నార్సింగి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. ‘యూట్యూబ్ చందుగాడు’ పేరుతో ఫేమస్ అయిన చంద్రశేఖర్ సాయికిరణ్ తన ఫేమ్‌ను ఉపయోగించుకొని నార్సింగికి చెందిన ఓ యువతితో ప్రేమ వ్యవహారం నడిపించాడు. 2021 ఏప్రిల్ 25న చంద్రశేఖర్ తన పుట్టిన రోజు వేడుకలకు యువతిని ఆహ్వానించి, పెండ్లి చేసుకుంటానని నమ్మించి, లైంగికదాడి చేశాడని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. నిందితుడితో పాటు అతని తల్లిదండ్రులు, మరో ఇద్దరిపై పలు సెక్షన్ల కింద పోలీసులకు కేసు నమోదు చేసి, చంద్రశేఖర్‌ను రిమాండ్‌కు తరలించారు.

జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హన్స్‌రాజ్‌కు వినతిపత్రం అందజేస్తున్న కృష్ణయ్య

బీసీలకు 2 లక్షల కోట్లు కేటాయించాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ నేత ఆర్ కృష్ణయ్య

హైదరాబాద్, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ): కేంద్ర ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి రూ.2 లక్షల కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఢిల్లీలో శుక్రవారం జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హన్స్‌రాజ్ గంగారాంకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ 45.50 లక్షల కోట్లు ఉంటే 56 శాతం జనాభా ఉన్న బీసీలకు కేవలం రూ.2 వేల కోట్లే కేటాయించడం దారుణమని పేర్కొన్నారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని, విద్య, ఉద్యోగ రంగాల్లో అవకాశాలు కల్పించాలని కోరారు. వృత్తిదారులకు సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, డాక్టర్ మారేశ్, మహేందర్, కర్రి వేణుమాధవ్, నీలా వెంకటేశ్, అనంతయ్య, అంగిరేకుల వరప్రసాద్, సాగర్, వేముల రామకృష్ణ, పృథ్వీగౌడ్, డాక్టర్ పద్మలత, కృష్ణమూర్తి, ఉదయ్‌నేత, రవీందర్, శివ, కిరణ్ భాషయ్య తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే
Policies are on SCR Railway website
డ.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఓపెన్ ఇ-టెండరు ప్రకటన నం.B/E.EGS/15/2023-24, తేది: 13-12-2023

దిగువ పనుల కొరకు దిగువ తెలిపిన తేదీన 15.00 గంటల వరకు భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం. 01 టెండరు నం. B/E.29/I/EGS/45/23-24, తేది: 13-12-2023. **పని పేరు:** BZA డివిజన్-అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద 14 స్టేషన్లు అనగా తుని, యలమంచిలి, అనపర్తి, నిడదవోలు, సామర్లకోట, కాకినాడ టౌన్, అనకాపల్లి, భీమవరం టౌన్, రాయనపాడు, సింగరాయకొండ, ఒంగోలు, ఏలూరు, చీరాల & బాపట్ల వద్ద COP షెల్టర్లకు ఎలక్ట్రికల్ ఏర్పాట్లు. **పూర్తిచేయు కాలం:** 5 నెలలు, **టెండరు విలువ:** రూ. 69,84,817, **బయానా/బిడ్ సెక్యూరిటీ:** రూ. 1,39,700/-, **టెండరు డాక్యుమెంట్ ధర:** రూ. లేదు, **ముగింపు తేది:** 05-01-2024.

క్ర.సం. 02 టెండరు నం. B/E.29/I/EGS/46/23-24, తేది: 13-12-2023. **పని పేరు:** BZA డివిజన్-విజయవాడ డివిజన్‌లో అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద 14 స్టేషన్లు అనగా CCT, SLO, APT, AKP, YLM, TUNI, NDD, EE, CLX, BPP, RYP, BVRT, SKM & OGL స్టేషన్ల వద్ద PF ఉపరితలాలకు అభివృద్ధి మరియు ప్లాట్‌ఫారం విస్తరణ-విద్యుత్ సరఫరా మరియు లైటింగ్ అరేంజ్‌మెంట్లు ఏర్పాటు చేయుట. **పూర్తిచేయు కాలం:** 5 నెలలు, **టెండరు విలువ:** రూ. 74,92,425/-, **బయానా/బిడ్ సెక్యూరిటీ:** రూ. 1,49,900/-, **టెండరు డాక్యుమెంట్ ధర:** రూ. లేదు, **ముగింపు తేది:** 05-01-2024.

క్ర.సం. 03 టెండరు నం. B/E.29/I/EGS/47/23-24, తేది: 13-12-2023. **పని పేరు:** విజయవాడ డివిజన్-దిగువ వాటి కొరకు ఎలక్ట్రికల్ అరేంజ్‌మెంట్లు ఏర్పాటు చేయుట-1) BVRT-UNDI సెక్షన్ మధ్య కి.మీ. 104/4-5 వద్ద మిడ్ సెక్షన్ కాపలాగల LC గేట్ నం. 113 ఇంటర్‌లాకింగ్ & 2) వెయిస్ట్ లెవెల్ వాటర్ హైడ్రాంట్స్ (స్టేబ్లింగ్ లైన్లు 1&2, 2&3 మధ్య), సిసి రోడ్లు, పిట్ లైన్ల వద్ద డ్రెయినేజ్ పై ఐరన్ స్లాబ్‌లు, రోలింగ్ అవుట్‌లో రోలింగ్, LED లైటింగ్ అరేంజ్‌మెంట్లు ఏర్పాటు చేయుట మరియు రెండు గదులు, C&W సిబ్బంది కొరకు సైకిల్ స్టాండ్ నిర్మాణం మరియు పిట్‌లైన్ నం.1 యొక్క క్యాట్‌వాక్ వెడల్పు చేయుట. **పూర్తిచేయు కాలం:** 9 నెలలు, **టెండరు విలువ:** రూ. 40,58,156.10, **బయానా/బిడ్ సెక్యూరిటీ:** రూ. 81,200/-, **టెండరు డాక్యుమెంట్ ధర:** రూ. లేదు, **ముగింపు తేది:** 05-01-2024.

కాగోరు టెండరుదారులు ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పులు/సవరణలను గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్: **www.ireps.gov.in** దర్శించవల్సిందిగా సూచించబడుతున్నారు.

డివిజినల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్), విజయవాడ

టెండరు ప్రకటన నం.18/WWS/RYPS/2023-24 తేది: 14.12.2023

భారత రాష్ట్రపతి తరపున ప్రొడక్షన్ ఇంజినీర్/RYPS, దక్షిణ మధ్య రైల్వే, వేగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి-521241 వారు ఇ-టెండరు కోరుతున్నారు.

టెండరు నం.: GR-M-210-BRS-18-2023. **వివరణ:** WWS/GTPL వద్ద బాడీ రిపేర్ షాప్‌లో 02 సంవత్సరాల కాలవ్యవధి కొరకు వివిధ వేగన్ కాంపోనెంట్ల సెట్టింగ్, ఫిట్‌మెంట్ ఫుల్ వెల్డింగ్, రివెటింగ్/లాక్ బోల్టింగ్ మరియు ఫ్యాబ్రికేషన్. **పరిమాణం:** **యాక్టివిటీ #1-బాడీ సైడ్ అరేంజ్‌మెంట్** సెట్టింగ్ & ఫిట్‌మెంట్- Qty-250 నం.లు, **యాక్టివిటీ #2-బాడీ ఎండ్ అరేంజ్‌మెంట్** సెట్టింగ్ & ఫిట్‌మెంట్-Qty-100 నం.లు, **యాక్టివిటీ #3-సోల్‌బార్స్** సెట్టింగ్ & ఫిట్‌మెంట్-Qty-200 నం.లు, **యాక్టివిటీ # 4-BCN/BOST వేగన్లపై ఫుల్ ఫ్లోర్స్** వెల్డింగ్-Qty-50 నం.లు, **యాక్టివిటీ #5-BOXN/BOXNR వేగన్లపై ఫుల్ ఫ్లోర్స్** వెల్డింగ్-Qty-300 నం.లు, **యాక్టివిటీ #6- బాడీ సైడ్ స్టాంచియన్స్** సెట్టింగ్ & ఫిట్‌మెంట్-Qty-4860 నం.లు, **యాక్టివిటీ #7-డోర్ వే ప్రెస్సింగ్** ఫుల్ వెల్డింగ్-Qty-10000 నం.లు, **యాక్టివిటీ #8-BOXN/BOXNHL ఫ్లాప్ డోర్స్** ఫ్యాబ్రికేషన్-Qty-6000 నం.లు, **పూర్తిచేయు కాలం:** 24 నెలలు, **టెండరు విలువ:** రూ. 2,25,37,725.39 (రెండు కోట్ల ఇరవై ఐదు లక్షల ముప్పై ఏడు వేల ఏడు వందల ఇరవై ఐదు రూపాయల ముప్పై తొమ్మిది పైసలు మాత్రమే) **డిపాజిట్ చేయవల్సిన బయానా:** రూ. 2,62,700 (రెండు లక్షల అరవై రెండు వేల ఏడు వందల రూపాయలు మాత్రమే) **టెండరు డాక్యుమెంట్ ధర:** ఉచితం, **ఆఫర్ చెల్లుబాటు:** తెరుచు తేది నుండి 60 రోజులు, **టెండరు రకం :** IRGCC-2022 ద్వారా నిర్వహించబడే వర్క్స్ టెండరు **టెండరింగ్ విధానం:** ఓపెన్ టెండరు-సింగిల్ ప్యాకెట్. **ఇదే తరహా స్వభావం గల పని:** వస్తుస్తుంది. **బిడ్ ముగింపు తేది & సమయం:** 09.01.2024న 15.00 గం. **బిడ్ తెరుచు తేది & సమయం:** 09.01.2024న 15-15గం. **టెండరు డాక్యుమెంట్ మరియు సవరణ:** టెండరు డాక్యుమెంట్ మరియు ఏవేని మార్పులు/సవరణల కొరకు వెబ్‌సైట్ **http://www.ireps.gov.in** దర్శించండి.

ప్రొడక్షన్ ఇంజినీర్/వేగన్ వర్క్‌షాప్/గుంటుపల్లి

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా)

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున CE/C-III/SC & CE/C-I/SC & CE/C-II/SC కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్, ద.మ.రైల్వే, సికింద్రాబాద్ వారు ఇ-టెండరు కోరుచున్నారు.

క్ర.సం.01, NIT No. EPC-12-CAO-C-SC-2023 తేది: 20-11-2023. **పని పేరు:** SCR కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్-దక్షిణ మధ్య రైల్వే, గుంటూర్ డివిజన్‌లో గుంటూరు-బీబీనగర్ డబ్లింగ్ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఎలక్ట్రిఫికేషన్ & సిగ్నలింగ్ పనులతో సహా కి.మీ. 103.00 నుండి కి.మీ.151.00 వరకు (అనగా 48 కి.మీ.) కుక్కడం స్టేషన్ (సహా) మరియు నడికుడి జంక్షన్ స్టేషన్ (మినహా) ట్రాక్ డబ్లింగ్ కొరకు ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ మరియు కన్‌స్ట్రక్షన్ (EPC) కాంట్రాక్ట్. **అంచనా వ్యయం:** రూ. 647,88,17,577.52. **బయానా:** రూ. 2,00,00,000/- **పూర్తి చేయు కాలము:** 30 (ముప్పై) నెలలు. **తెరచు తేది:** 01-02-2024, 15.00 గం.

క్ర.సం.02, NIT No. EPC-13-CAO-C-SC-2023 తేది: 4-12-2023. **పని పేరు:** SCR కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్-దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్ డివిజన్‌లో గుత్తి (సహా) & పెండేకల్లు (సహా) (31.50 కి.మీ.) మధ్య సిగ్నల్ & టెలికమ్యూనికేషన్, ఎలక్ట్రిఫికేషన్ & ఎలక్ట్రికల్ జనరల్ సర్వీస్ పనులతో సహా ట్రాక్ ప్రతిపాదిత డబ్లింగ్ కొరకు ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ మరియు కన్‌స్ట్రక్షన్ (EPC) కాంట్రాక్ట్ అగ్రిమెంట్. **అంచనా వ్యయం:** రూ. 333,17,03,872.64. **బయానా:** రూ. 1,66,58,500/- **పూర్తి చేయు కాలము:** 18 (పద్దెనిమిది) నెలలు. **తెరచు తేది:** 28-02-2024, 15.00 గం.

క్ర.సం.03, NIT No. EPC-14-CAO-C-SC-2023 తేది: 06-12-2023. **పని పేరు:** SCR కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్-దక్షిణ మధ్య రైల్వే, గుంటూరు డివిజన్‌లో గుంటూరు-గుంతకల్ డబ్లింగ్ లైన్ ప్రాజెక్ట్-దిగువమెట్ట గాజులపల్లి సెక్షన్ యొక్క బొగధ టన్నెల్ (T-1)- (కి.మీ. 219.000-కి.మీ. 223.800) 4.80 కి.మీ. పొడవు (1.60 కి.మీ. టన్నెల్ పొడవు + 3.20 కి.మీ. టన్నెల్ అప్రోచ్‌ల పొడవు) & చెలమ టన్నెల్ (T-2)- (కి.మీ. 232.300- కి.మీ. 233.600) 1.30 కి.మీ. పొడవు (0.34 కి.మీ. టన్నెల్ పొడవు + 0.96 కి.మీ. టన్నెల్ అప్రోచ్‌ల పొడవు) (సుమారు మొత్తం పొడవు 6.10 కి.మీ.) కొరకు టన్నెల్ పని మరియు అప్రోచ్‌ల నిర్మాణం & అనుబంధ పనుల కొరకు ఇంజినీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ మరియు కన్‌స్ట్రక్షన్ (EPC) కాంట్రాక్ట్. **అంచనా వ్యయం:** రూ. 126,95,05,752.69. **బయానా:** రూ. 63,47,600/- **పూర్తి చేయు కాలము:** 24 (ఇరవై నాలుగు) నెలలు. **తెరచు తేది:** 07-03-2024, 15.00 గం.

క్ర.సం.04, NIT No. 51-CAO-C-SC-2023 తేది: 12-12-2023. **పని పేరు:** SCR కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్-కాజీపేట్-బల్హార్షా సెక్షన్-కాజీపేట్-బల్హార్షా స్టేషన్ల మధ్య ఎలక్ట్రిఫికేషన్‌తో ప్రతిపాదిత 3వ లైన్-మాకుడి (MKDI) మరియు సిర్పూర్ కాగజ్‌నగర్ (SKZR) స్టేషన్ల మధ్య (MKDI యార్డ్ మినహా మరియు SRUR & SKZR యార్డ్‌తో సహా) Ch: 175619.00m నుండి Ch: 203457.00m వరకు కొత్తగా ప్రారంభించిన 3వలైన్ ట్రాక్ నిర్వహణ. **అంచనా వ్యయం:** రూ. 139,26,264.93. **బయానా:** రూ. 2,19,600/- **పూర్తి చేయు కాలము:** 12 (పన్నెండు) నెలలు. **తెరచు తేది:** 02-01-2024, 15.00 గం.

i) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ **https://ireps.gov.in** కు లాగిన్ కండి.టెండరు దాఖలు చేయు కాలవ్యవధిలో అనగా టెండరు ముగింపుకు ముందస్తుగా పదిహేను రోజుల్లోగా టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చెయ్యాలి.
ii) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, (కన్‌స్ట్రక్షన్), సికింద్రాబాద్

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http:// www.scr.indianrailways.gov.in దర్శించండి

ఆటో యూనియన్ల పోరుబాట

నేటి నుంచి బీఎంఎస్ వినతిపత్రాల ఉద్యమం

- 19న తెలంగాణ మోటర్స్ డ్రైవర్స్ యూనియన్ రౌండ్‌టేబుల్
- నాడు చంద్రబాబు హైదరాబాద్‌లోకి ఆటోలను రానీయలేదు
- నేడు సీఎం రేవంత్‌రెడ్డి ఆటో వృత్తినే లేకుండా చేస్తున్నారు
- బీఎంఎస్ ఆటో, ట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్ నేత రవిశంకర్ ఆగ్రహం

హైదరాబాద్ నాచారంలో నిరసన తెలుపుతున్న తెలంగాణ ఆటో మోటర్ డ్రైవర్ ట్రేడ్ యూనియన్ నాయకులు

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ): మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలులోకి వచ్చిన నేపథ్యంలో వీధినపడ్డ ఆటో డ్రైవర్లకు ఉపాధి చూపించాలని డిమాండ్ చేస్తూ ఆటో యూనియన్లు పోరుబాట పడుతున్నాయి. ఇప్పటికే పలు సంఘాలు వివిధ కార్యక్రమాలకు వేర్వేరుగా పిలుపునిచ్చాయి. ఈ నెల 16 నుంచి 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్లు, తహసిల్‌దార్లు, బస్ డిపో మేనేజర్లకు వినతిపత్రాలు అందజేయాలని బీఎంఎస్ ఆటో అండ్ ట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్ పిలుపునిచ్చింది. ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించకపోతే ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించింది. మరోవైపు ఈ నెల 19న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్టు తెలంగాణ ఆటో మోటర్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ తెలిపింది. ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని శ్రమశక్తి భవన్‌లో బీఎంఎస్ ఆటో అండ్ ట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు రవిశంకర్ మీడియాతో మాట్లాడుతూ.. మహిళలకు ఉచిత బస్సు ప్ర యాణం ఆటో డ్రైవర్ల ఉపాధిపై పిడుగుపాటుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు హైదరాబాద్ నగరంలోకి ఆటోలను రానియ్యకుండా డ్రైవర్లను వేధించారనీ, నేడు సీఎం రేవంత్‌రెడ్డి ఆటో డ్రైవర్ల భవిష్యత్‌నే కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ల బతుకులకు ప్రభుత్వం భరోసా చూపకపోతే భవిష్యత్ కార్యాచరణ ఉధృతంగా ఉంటుందని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామన్న కాంగ్రెస్.. రోజూ వెయ్యి సంపాదించే ఆటో డ్రైవర్ల ఉపాధికి గండి కొట్టిందని విమర్శించారు. పార్టీలు, జెండాలు, విభేదాలు పక్కనపెట్టి ఆటో సంఘాలన్నీ ఏకం కావాలని గ్రేటర్ ఆటో యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌ముదిరాజ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రేటర్ ప్రధాన కార్యదర్శి కిషన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల బతుకు నాశనం: వేముల మారయ్య

కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత విధానాలతో రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మంది ఆటో డ్రైవర్ల బతుకు నాశనమైందని తెలంగాణ ఆటో మోటర్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ఉపాధి చూపించాలని కోరుతూ శుక్రవారం నాచారంలోని ఆటో అడ్డా వద్ద యూనియన్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేముల మారయ్య మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల సమస్యలపై చర్చించేందుకు ఈ నెల 19న బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అన్ని యూనియన్లతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. మేధావులు ఆటో డ్రైవర్ల సమస్యలపై స్పందించి తమ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్‌లో ఒక్కో అడ్డా మీద వందకుపైగా ఆటోలు ఉండేవని ఇప్పుడు 20 ఆటోలు ఉండటమే గగనంగా మారిందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే ఆటో సంఘాలతో చర్చలు జరిపి ఉపాధి చూపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డీ శ్రీనివాస్, పాండునాయక్, శాతం రమేశ్, చిన్నం బాల నరసింహ, హైమద్‌బాయ్, నిరంజన్, రాజు మార్, అనీఫ్, అశోక్, ఎల్ రవి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ పట్టించుకోలేదు

ప్రజాభవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి ఆటో సమస్యలపై వినతిపత్రం ఇస్తే రెండు సెకన్లు కూడా చూడలేదు. సమస్య చెప్పడానికి ప్రయత్నిస్తే పట్టించుకోలేదు. నేను వినతిపత్రం అందించినట్టు నాకు సందేశం కూడా రాలేదు. ఆటో డ్రైవర్ల సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవాలి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై పునరాలోచన చేయాలి. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆటోల సేవలను వినియోగించి వారికి ఉపాధి కల్పించాలి. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం. ఆటో డ్రైవర్లను వేధించిన చంద్రబాబు విధానాలను రేవంత్ అనుసరిస్తున్నారు.

–మహ్మద్ హబీబ్, ఆటో డ్రైవర్

టీవర్క్స్‌కొత్త సీఈవో ఆనంద్ రాజగోపాలన్

టీ ఫైబర్ డైరెక్టర్‌గా కాసుల ఆనంద్

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ): టీవర్క్స్ కొత్త సీఈవోగా అనంద్ రాజగోపాలన్‌ను ప్రభుత్వం నియమించింది. ఇప్పటి వరకు టీ వర్క్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా సుజయ్ కారంపూరి పనిచేస్తున్నారు. సుజయ్ టీఫైబర్ డైరెక్టర్‌గానూ కొనసాగుతున్నారు. కొత్త ప్రభుత్వం ఆయనను రెండు పదవుల్లోంచి తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం టీవర్క్స్‌లో డైరెక్టర్ ఆపరేషన్స్‌గా పనిచేస్తున్న ఆనంద్ రాజగోపాలన్‌ను టీవర్క్స్ సీఈవోగా, టీఫైబర్ డైరెక్టర్‌గా కాసుల ఆనంద్‌ను నియమిస్తూ శుక్రవారం ఆదేశాలిచ్చింది. అటు.. ఎలక్ట్రానిక్స్ అండ్ డిజిటల్ వింగ్ ముఖ్య అధికారిగా ఎస్కే శర్మను నియమిస్తూ ఆదేశాలు జారీచేసింది.

ఉమెన్ సేఫ్టీపై ట్రైనీ ఐపీఎస్‌లకు అవగాహన

హైదరాబాద్, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ): ఉమెన్ సేఫ్టీ వింగ్‌పై ఆ విభాగం ఏడీజీ శిఖా గోయల్ రాష్ట్రానికి వచ్చిన ట్రైనీ ఐపీఎస్‌లకు శుక్రవారం అవగాహన కల్పించారు. రాష్ట్ర పోలీస్ అకాడమీలో ఉమెన్ సేఫ్టీ వింగ్‌లోని భరోసా, షీటీమ్స్, సాహస్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి విభాగాలు, వాటి పనితీరుపై ఆమె ట్రైనీలకు వివరించారు. మన ఉమెన్ సేఫ్టీ వింగ్ ఇతర రాష్ట్రాలకు ఏ విధంగా ఆదర్శంగా నిలిచిందో చెప్పారు. ఇప్పటివరకు నమోదైన కేసులు, సున్నితమైన కేసులను ఛేదించిన విధానం, సంచలనం సృష్టించిన లైంగికదాడుల కేసులను డీల్ చేసిన విధానం గురించి విపులంగా వివరించారు.

శీతాకాలపు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అగ్ని మాపక సిబ్బంది

చలిమంటలతో జరభద్రం

- శీతాకాలపు అగ్ని ప్రమాదాలపై అవగాహన
- రాష్ట్రవ్యాప్తంగా 84 చోట్ల మాక్ డ్రిల్స్

హైదరాబాద్, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ): ఇటీవల తరచు చోటుచేసుకుంటున్న అగ్నిప్రమాదాలపై రాష్ట్ర అగ్నిమాపకశాఖ అప్రమత్తమయ్యింది. శీతాకాలంలో చలిమంటలు, గ్యాస్ సిలిండర్ పేలుడు, గడ్డివాముల దగ్ధం వంటి ఘటనలపై రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం 84 ప్రాంతాల్లో మాక్‌డ్రిల్స్ నిర్వహించింది. ఫైర్ సేఫ్టీ అవగాహనలో భాగంగా పెట్రోల్ బంక్‌లు, పాఠశాలలు, కళాశాలలు, పరిశ్రమలు, అపార్ట్‌మెంట్లు, షాపింగ్‌మాల్స్ వంటి వివిధ ప్రాంగణాల్లో ఈ అవగాహన కార్యక్రమాలు కొనసాగాయి. అగ్ని ప్రమాదాలు, విపత్తులు సంభవిస్తే 101కు డయల్ చేయాలని అధికారులు, సిబ్బంది ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ)

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన-19/2023-24

CGM/Op/Rural Zone యొక్క కొత్త స్పెసిఫికేషన్ నంబర్ 35/23-24 మరియు స్పెసిఫికేషన్ నంబర్ 30/23-24 యొక్క 2వ ఎక్స్‌టెన్షన్ కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన. **వివరాలు: CGM/Op/Rural Zone** యొక్క కొత్త స్పెసిఫికేషన్ నంబర్ 35/23-24 మరియు స్పెసిఫికేషన్ నంబర్ 30/23-24 యొక్క 2వ ఎక్స్‌టెన్షన్ కొరకు దిగువ విధంగా ఉన్నవి: 1. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభం: 16-12-2023న 14.00 గం. నుండి., 2. బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేది & సమయం ఆన్‌లైన్: 23-12-2023న 14.00 గం. వరకు, 3. బిడ్ దాఖలుకు చివరి తేది & సమయం: 23-12-2023న 14.30 గం.వరకు. 4. DDలు/BGలతో సహా హార్డ్ కాపీల కొరకు చివరి తేది & సమయం: 27-12-2023న 14.00 గం., 5. సాంకేతిక బిడ్ తెరుచు తేది & సమయం: 27-12-2023న 15.00 గం., 6. ధర బిడ్ తెరుచు తేది & సమయం: 02-01-2024న 15.00 గం. తదుపరి వివరాల కొరకు దర్శించండి: **www.tender.telangana.gov.in** మరియు **www.tssouthernpower.com** మరియు సంప్రదించండి: O/o. CGM/Op/Rural Zone, గగన్‌విహార్, నాంపల్లి, హైదరాబాద్. ఫోన్ నం. 040-29301311.

సం/- చీఫ్ జనరల్ మేనేజర్, ఆపరేషన్, రూరల్ జోన్, TSSPDCL, గగన్‌విహార్, నాంపల్లి, హైదరాబాద్

DIPR RO.No. 8686-PP/CL/ADVT/1/2023-24, Dt: 15-12-2023

హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్

టెండరు ప్రకటన నం.5 /GM(W)/EM/HMRL/2023-24, తేది: 12-12-2023
భరత్ నగర్ మెట్రో రైల్ స్టేషన్, హైదరాబాద్ క్రిందగల మెజనైన్ ఫ్లోర్‌తో (w-షాప్స్) HMRL యొక్క ఐదు షాపులు

ఒక్కొక్కటి 158 చ.అ. మొత్తం కార్పెట్ ఏరియాతో భరత్ నగర్ మెట్రో రైల్ స్టేషన్, హైదరాబాద్ క్రిందగల మెజనైన్ ఫ్లోర్‌తో (W-షాప్స్) HMRL యొక్క ఐదు షాప్‌లు లీజ్/ అద్దెపై లభిస్తున్నాయి. ఆసక్తిగల సంస్థలు నిర్ణీత ప్రొఫార్మాలో (ఆఫరు షెడ్యూల్) దరఖాస్తు చేయవచ్చు మరియు తమ ఆఫరు దాఖలు చేయవచ్చు. ఆఫరు షెడ్యూల్ జనరల్ మేనేజర్ (వర్క్స్) కార్యాలయం, హైదరాబాద్ మెట్రోరైల్ లిమిటెడ్, మెట్రో రైల్ భవన్, రసూల్‌పురా, బేగంపేట్, హైదరాబాద్‌లో 16-12-2023 నుండి జారీ చేయబడతాయి. ఇందుకుగాను దరఖాస్తు రుసుముగా హైదరాబాద్ మెట్రోరైల్ లిమిటెడ్ పేరున తీసిన DD ద్వారా రూ. 1000/- చెల్లించాలి. ఈ మొత్తం వాపసు చేయబడదు. ఆఫరు స్వీకరణకు ఆఖరి తేది: 28-12-2023, మ. 3.00గం.లోగా. తదుపరి వివరాలకు సంప్రదించండి: ఎస్టేట్ మేనేజర్, హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్, మొబైల్: 7702800944 లేదా దర్శించండి వెబ్‌సైట్ **www.hmrl.co.in**

సం/- **జనరల్ మేనేజర్ (W), హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్.**

DIPR RO.No. 8692-PP/CL/ADVT/1/2023-24, Dt: 15-12-2023

తెలంగాణ ప్రభుత్వము
సమాచార మరియు పౌర సంబంధాల శాఖ, హైదరాబాద్

సంక్షిప్త టెండరు ప్రకటన

టెండరు ప్రకటన నం. 000037/AE/DE/2014/17 **తేది:14-12-2023**

తెలంగాణ రాష్ట్రం మరియు జంటనగరాలలో అద్దె ప్రాతిపదికన నైపుణ్యం గల లేబర్, జనరేటర్, UPS, PA ఎక్విప్‌మెంట్, ట్రస్స్ & చైన్ పుల్లీ రవాణా మరియు PA సిస్టమ్ అరేంజ్‌మెంట్స్ ఏర్పాటు కొరకు అనుభవం, అర్హత గల ఏజెన్సీల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (02) సంవత్సర కాలానికి I&PR శాఖతో ఎంప్యానెల్‌మెంట్ కొరకు. టెండరు షెడ్యూళ్లను స్పెషల్ కమిషనర్ కార్యాలయం, I&PR శాఖ, హైదరాబాద్ నుండి 16-12-2023 నుండి పని వేళలలో పొందవచ్చును. ఇందుకుగాను ది అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్, I&PR డిప